
*మనకు గుర్తువుండి ఎదటివారికి మనం గుర్తుకి రాకపోతే రాగం శ్రుతి తప్పుతుంది.*



# శృతి తప్పని రాగం

'జబీన్'

దిద్దుతున్న ఆన్సరు పేపర్లు ప్రక్కన పెట్టి వాచీ చూసుకుంది సుశీల. టైము పదిన్నర కావొస్తుంది. ఇంకో రెండు గంటల్లో స్కూలు వదిలేస్తారు. రెండు గంటలకు వైజాగ్ పోయే ట్రైనుంది. ఆ ట్రైను అందుకుంటే సాయంత్రం ఆరు గంటలకల్లా వైజాగ్ చేరుకోవచ్చు. మాధవరావుగారు మద్రాసునుంచి వైజాగ్‌కు ఫామిలీతోసహా వచ్చేశారని తెలిసినప్పటినుంచి వైజాగ్ ఎప్పుడు వెళదామా పాపను ఎప్పుడు చూద్దామా అని తహతహలాడుతోంది సుశీల మనస్సు. పాప-శిరీష. ఇప్పుడు పెద్దదై పోయి ఉంటుంది. చిన్నప్పుడు బొద్దుగా బొమ్మలా గుండేది. ఇపుడు నాజూకుగా తయారయిందేమో!

స్ప్రింగ్ డోర్ చప్పుడుకి తల పైకెత్తి చూసింది సుశీల. ప్యూన్ అప్పన్న తల లోపలికి పెట్టి "ఎవరో రాజమ్మట, మిమ్మల్ని చూడాలంటున్నారు" అన్నాడు.

లోపలికి పంపించమని చెప్పింది సుశీల.

లోపలికి వచ్చినావిడ రెండు చేతులు జోడించి సుశీలకు నమస్కారం చేసింది. యాభై ఏళ్ళుంటా యావిడకు. చేతిలో

చిన్న ప్యాకెట్ వుంది.

"ఏం కావాలమ్మా మీకు?"

"జ్యోతమ్మగారు ఇక్కడే చదువుతున్నారని విని వచ్చానమ్మా! జ్యోతమ్మ గార్ని ఈ చేతులతో నేనే పెంచాను. ఇపుడు ఎలావుందో చూసి పోదామని వచ్చానమ్మా."

"ఏ జ్యోతి? ఏ క్లాసు చదువుతోంది?"

"ఏమోనమ్మా! నాకు సరిగ్గా తెలీదు. డాక్టరిగారు జ్యోతమ్మని ఇక్కడే చేర్పించారని మా మేనల్లుడు చెప్పాడు. నేనీ ఊరికి మా మేనల్లుడి పెళ్ళికి వచ్చానమ్మా."

"ఓహో, డాక్టర్ వరప్రసాదరావు కూతురుజ్యోతి; ఫోర్తుక్లాసు చదువుతోంది. హాస్టలులో ఉంటోంది - కూర్చోండి పిలిపిస్తాను."

అప్పన్నను పిలిచి జ్యోతిని పిలుచుకు రమ్మని పంపించింది సుశీల.

ఆవిడ కుర్చీలో కూర్చుంది.

"మీరు పాపకి ఏమవుతారు?" అడిగింది సుశీల.

"నేను డాక్టరుగారిఇంట్లో ఆయానమ్మా. తల్లి లేని ఆ పాపను అయిదేళ్ళు వచ్చేదాకా నేనే పెంచానమ్మా. తరువాత డాక్టరుగారు ఇంకో ఊరికి వెళ్ళిపోయారు."

స్ప్రింగ్ డోర్ తెరుచుకొని లోపలికి వచ్చింది జ్యోతి. వైట్ ఫ్రాక్, బ్లూ స్కర్ట్ చూడ ముచ్చటగా వుంది.

దగ్గరగా వచ్చి "పిలిచారా మేడమ్" అని అడిగింది.

సుశీల సమాధానం చెప్పబోయేంతలో రాజమ్మ పాపను భుజాలు పట్టుకొని తనవైపుకు తిప్పుకొని "నన్ను మర్చిపోయావా జ్యోతమ్మా" అం బుగ్గలపై ముద్దు పెట్టుకుంది.

"ఛీ! ఎవరు నువ్వు? నన్నొదులు, నా గౌనంతా పాడు చేసేశావ్!" కసిరి కొట్టింది పాప.

ఒక్కసారిగా మ్రాన్పడిపోయి పాపను వదిలేసింది ఆవిడ.

"జ్యోతీ ఏమిటది? పెద్ద వాళ్ళతో అలాగేనా మాట్లాడేది? ఆవిడ ఎవరో జ్ఞాపకం లేదా? నీ ఆయా అమ్మా!" అంది సుశీల.

ఆవిడవైపు పురుగును చూసినట్టు చూసింది పాప. ఆ కళ్ళలో జుగుప్స, తిరస్కారం స్పష్టంగా కనబడుతున్నాయి.

"నేను జ్ఞాపకంలేనా తల్లీ!" ఆవిడ గొంతు బొంగురుపోయింది.

లేదన్నట్లుగా తలఊపి తల దించుకుంది పాప. సుశీలకి ఏం చేయాలో తోచలేదు.

"నీకు ఇపుడు క్లాసుందా?" పాపను అడిగింది.

ఉందన్నట్లుగా తల వూపింది పాప.

"సరే నువ్వు వెళ్ళు."

పరిగెట్టుకుంటూ వెళ్ళిపోయింది పాప.

తల వంచుకొని మౌనంగా కూర్చున్న ఆవిడవైపు చూసి "చిన్నపిల్ల కదండీ మరిచిపోయి వుంటుంది. మీరేమీ బాధపడకండి" అంది సుశీల.

తలెత్తిన ఆవిడ కళ్ళల్లో కన్నీళ్ళు.

"అవునమ్మా, మర్చిపోయి వుంటుంది. నేనింకా ఎందుకు జ్ఞాపకం వుంటాను-నా పిచ్చిగాని."

ఆవిడ లేచి నిలబడింది. చేతిలో వున్న ప్యాకెట్ వైపు ఒకసారి చూసుకొని "ఇది పాపకివ్వండి" అని చెప్పి ప్యాకెట్ టేబిల్ మీద పెట్టి వెళ్ళిపోయింది ఆవిడ.

ఆవిడ వెళ్ళినవైపే చూస్తూ ఉండిపోయింది సుశీల. పాపం ఆవిడ మనస్సు ఎంత బాధపడిందో ఎంతో ప్రేమతో చూద్దామని వస్తే. హఠాత్తుగా శిరీష జ్ఞాపకం వచ్చింది సుశీలకు. తన శిరీష, తన పాప కూడా తనను ఇలాగే తిరస్కరిస్తుందా? లేదు అలా ఎన్నటికీ జరగదు. అలా జరగడానికి వీల్లేదు. మనసంతా అదోలా అయిపోగా తలపట్టుకొని కుర్చీలో అలాగే ఉండిపోయింది సుశీల.


పాపతో తన మొదటి పరిచయం ఇంకా జ్ఞాపకం ఉంది సుశీలకు. అది పదిహేనేళ్ళ క్రిందటి మాట.

* * *

అవి సుశీల చదువుకునే రోజులు. వేసవి సెలవుల్లో వాళ్ళ అమ్మమ్మగారి ఊరు వెళ్ళింది. ఆ ఊరు చాల చిన్నదేకాని, అక్కడి ప్రకృతి సుశీలను చాలా ఆకర్షించింది. చుట్టు ప్రక్కల కొబ్బరి చెట్లు, తాటి చెట్లు, కొద్ది దూరంలో వరిపైరులు గాలికి కదులుతూ అందంగా కన్పిస్తుంటాయి. ఆ వూరిలో వాళ్ళదే పెద్ద మేడ. ఆ ఊరిలో మొత్తం పన్నెండు పెంకుటిళ్ళున్నాయి. ఊరికి కొద్ది దూరంలో సుమారు వంద పూరి గుడిసెలున్నాయి. సుశీల ఎక్కువగా కిటికీలోనుంచి అందాల ప్రకృతిని చూస్తూ ఆనందిస్తూ కాలక్షేపం చేసుకునేది.

ఒక రోజు సుశీల బయట అరుగుమీద నిల్చుంది. అంతలో ఒక పది పదకొండేళ్ళ అమ్మాయి ఏడాది పాపను ఎత్తుకొని వెళుతోంది. సుశీలకు చిన్న పిల్లలంటే చాల సరదా. ఆ అమ్మాయిని దగ్గరకు పిలిచి పాపను ఎత్తుకొన్నది. పాప కొత్త,పాతా లేకుండా నవ్వుతూ తన చేతుల్లోకి వచ్చి వాలింది. చాలాసేపు పాపను ఆడించింది.






మొదటి పరిచయంతోనే పాప తనను బాగా ఆకర్షించింది. పాప పేరు శిరీషట. పాప వాళ్ళ యిల్లు సుశీల వాళ్ళింటికి ఎదురుగానే. అప్పటి నుంచి ప్రతిరోజు ఉదయం శిరీషను ఎవరో ఒకరిచేత తెప్పించుకోవటం, పాల క్రైముకు ఇంటికి పంపడం చేస్తోంది.

ఒకరోజు శిరీష అమ్మగారు తాము రేపు ఊరు వెళ్ళిపోతున్నామని చెప్పారు. ఒక్కసారిగా తన ఆత్మీయమైన శిరీషను ఎవరో లాక్కెళ్ళినట్లుగా బాధపడింది సుశీల. కాని తనేం చెప్పగలదు ఆవిడతో. ఆ రోజంతా పాపను వదలలేకపోయింది సుశీల. అర్జంటుగా క్లాత్ తెప్పించి ఓ గౌను కుట్టి దానిమీద చక్కగా ఎంబ్రాయిడరీ చేసింది. మర్నాడు పాపకు తొడిగించింది. ఎర్రటి గౌనులో పాప ఎర్ర గులాబీలా వుంది. ఇక రెండు గంటల్లో పాప తనను విడిచివెళ్ళిపోతుంది. మాట్లాడాలంటే ఏడుపు వస్తున్నది సుశీలకు. శిరీషను ఆడిస్తూ మౌనంగా కూర్చుంది. గుర్తుగా కనీసం శిరీష ఫోటో కూడా లేదు తన దగ్గర. వాళ్ళమ్మగారి నడిగితే తరువాత పంపిస్తామన్నారు.

పాపను వాళ్ళమ్మగారు ఎత్తుకుని గుర్రపుబండి ఎక్కారు. శిరీష తన చిన్నారి చేతులతో సుశీలకు టాటా చెప్పింది. తను కన్నీటి పొరలమధ్యనుంచి దిగులుగా పాపకు టాటా చెప్తూ నిల్చుంది. క్రమంగా బండి కనుమరుగయింది. బరువెక్కిన మనసుతో యింట్లో అడుగు పెట్టింది సుశీల.

* * * *

స్కూలుగంట గణ గణ మ్రోగడంతో సుశీల ఈ లోకంలోకి వచ్చింది. వెంటనే ఇంతకు ముందు జరిగినదంతా జ్ఞాపకం వచ్చింది. తన శిరీషకూడా జ్యోతిలాగే తనను తిరస్కరిస్తుందా? శిరీషకు తను జ్ఞాపకం ఉండకపోవచ్చు. కాని తను దగరికి వెళ్ళి ప్రేమతో పలుకరిస్తే తనను ఆదరించదా? తన ఆప్యాయతను అర్థం చేసుకోదా!

ఎక్కడి నుంచి వస్తుంది ఆప్యాయత? ఎప్పుడో చిన్నప్పుడు ఎత్తుకు తిరిగినంత మాత్రాన ఆ అమ్మాయి తనంటే ఇష్టపడుతుందని, తనను గౌరవిస్తుందని నమ్మకం ఏమిటి? తను ఇంత ఆతృతగా అక్కడకు వెళ్ళుతున్నది రాజమ్మలా అవమానం పొందటానికే? ఓహ్! జ్యోతి కళ్ళలో తను చూసిన జుగుప్స, తిరస్కారం



శిరీష దగ్గర తను ఎదుర్కోవలసి వస్తే అది తను భరించలేదు గాక భరించలేదు. అంతకంటే అక్కడికి వెళ్ళకుండా ఉండటమే మేలు. చిన్ననాటి ఆ ఆప్యాయత, ఆ మమకారం, ఆ ప్రేమ, కమ్మని కలలాంటి ఆ అనుభూతి చెదిరిపోకుండా వుండటమే తనకు కావల్సింది.


"ఏమమ్మా! ఊరికి వెళ్ళాలన్నారు! ఇంకా ఇక్కడే ఉన్నారేం?" లోపలికి వచ్చిన అప్పన్న కుర్చీలో బొమ్మలా కూర్చున్న సుశీలమ్మని చూసి నెమ్మదిగా అడిగాడు.

"లేదు అప్పన్నా నేను ఊరికి వెళ్ళడం లేదు"- తేలికపడిన మనస్సుతో బయటికి నడిచింది సుశీల. ★


ఇతరులకు తోడ్పడుతూ యూకోబ్యాంక్ నుండి అత్యధిక వడ్డీని సంపాదించు కోండి.

# గోవింద రాజన్ డిపాజిట్ చేసిన సొమ్ముతో 6 సాలెవారు తిరిగి పనిలోకి వెళ్లారు.

# అతడు ఎప్పుడూ మగ్గాన్ని చూచి ఎరగడు.



ఈ సాలెవారు మహారాష్ట్రలోని ఓ మారుమూల గ్రామనివాసి.

గోవింద రాజన్ ప్రతినెలా రూ. 200/– రెకరింగ్ డిపాజిట్ స్కీములో మిగుల్చుకుంటున్నపుడు, తను 6 సాలెవారికి తిరిగి పని కల్పించ గలడని వూహించలేదు.

యూకోబ్యాంకులో, గోవింద రాజన్ డిపాజిట్ కూడా, తదితర ఖాతాదార్ల సొమ్ములాగే మన సమాజంలోని బలహీన వర్గాలను వుద్ధరించుటకు గల అనేక పథకాల అమలుకు పనికొస్తోంది.

మా సహాయంతో సాలెవారు ఎప్పటిలా పని చేసుకుంటున్నట్లే వికలాంగులకు వుపాధి, స్త్రీలకు బ్రతుకుతెరువు కల్గింది. ఇలాగే మీరు దాచుకున్న చిన్న చిన్న మొత్తాలు పెద్దపెట్టున సాంఘిక ప్రయోజనాలకు పనికొస్తున్నాయి.

మీరు యూకోబ్యాంక్‌లో ఏ డిపాజిట్ స్కీములో సొమ్ము దాచుకున్నా సరే, యితరులకు మీరు స్వయం వుపాధి కల్పన కలిగిస్తున్నారన్నమాట. మీకు మీరే సహాయం చేసుకుంటున్నారు సురక్షితమైన లాభసాటి మార్గం. మీకు నిలకడగా ఆదాయాన్ని చేకూరుస్తాయి

యూకోబ్యాంక్ సమర్పించు లాభసాటి డిపాజిట్ పథకాలు

సేవింగ్స్ బ్యాంక్ అక్కౌంట్ స్కీమ్
ఫిక్సెడ్ అండ్ టైమ్ డిపాజిట్ స్కీమ్
రెకరింగ్ డిపాజిట్ స్కీమ్
ఫిక్సెడ్ డిపాజిట్‌తో జోడించిన రెకరింగ్ డిపాజిట్ స్కీమ్
డిపాజిట్ సర్టిఫికేట్ స్కీమ్
కుబేర యోజనా
ఫిక్సెడ్ డిపాజిట్‌తో జోడించిన జనతా వ్యక్తిగత ప్రమాద బీమా పాలిసీ

యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్

తమకు తామే లాభదాయకంగా సహాయ పడేలా ప్రజలకు సహాయము చేయు చున్నాము

UCO/CAS-9 TEL